సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

సభా ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 : ఈనెల 21న సీఎం రేవంత్‌రెడ్డి మండలంలోని అప్పక్‌పల్లి వద్ద వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేం దుకు వస్తున్నారు. ఈ నేప థ్యంలో బుధవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. సింగారం చౌరస్తాలో నూతన పెట్రోల్ బంక్, హెలీప్యాడ్, అప్ప క్‌పల్లి వద్ద సభా స్థలాన్ని పరి శీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం మెడికల్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే శిలాఫలకాలు, ఇతర ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్‌తో చర్చించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలం, ట్రైనీ కలెక్టర్ గరీమనరులు, ఆర్డీవో రాంచందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేత

నారాయణపేట, ఫిబ్రవరి 19 : దారమగిద్ద మండలం లోకుర్తికి చెందిన అనీల్, మమత కులాంతర వివాహం చేసు కొని ప్రోత్సా హకం కోసం ఆన్ లైన్‌లో దర ఖాస్తు చేసుకున్నారు. అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా రూ.2.50లక్షలు మంజూరయ్యాయి. బుధవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి లబ్ధిదారులకు చెక్కును అంద జేశారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి ఉమాపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డైరెక్టర్ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

- ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ జీవి తాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ డీకే అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని పెద్దరేవల్లిలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీతనాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్, రవి శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఎమ్మెల్యే..

జడ్చర్ల, ఫిబ్రవరి 19 : శివాజీ మహారాజ్ జయంతిని బుధవారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని పాతబ జార్ హనుమాన్ ఆలయం వద్ద గల శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి పాల్గొని శివాజీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. పాతబజార్‌లో రెడ్‌క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే రక్తదానం చేశారు.

ఉదండాపూర్‌లో సర్వే చేయిస్తాం..

ఉదం డాపూల్ రిజర్వాయర్‌లో భూములు, ఇండ్లు కోల్పో యిన నిర్వాసితుల కోసం సర్వే చేయిస్తామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లా డారు. ఉదండా పూల్‌లో నివాసం ఉన్నట్లు 1,005 దర ఖాస్తులు వచ్చాయని, అందులో 570మంది మాత్రమే నివాసం ఉంటున్న నిర్వాసితులు కాగా, మిగిలిన వారు బోగస్ లబ్ధిదారులన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రూ.42కోట్లు నిర్వాసితుల ఖాతాల్లోకి వచ్చాయని, రెండురో జుల కిందటే మరో రూ.71కోట్లు జిల్లా కలెక్టర్‌ఖాతాలో డబ్బులు జమచేసినట్లు వివరించారు.

స్వపరిపాలన దినోత్సవం

బాదేపల్లి బాలికల జెడ్పీహైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

జడ్చర్ల టౌన్, ఫిబ్రవరి 19 : పట్టణంలోని బాలికల జెడ్పీ హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. 46 మంది విద్యార్థులు టీచింగ్, ఆరు గురు నాన్‌టీచింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులను ప్రదానం చేశారు. అదేవిధంగా మండలంలోని కోడ్గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వ హించారు.

కలెక్టర్‌గా శిరీష, అడి షనల్ కలెక్టర్‌గా అఖిల్‌కుమార్, డీఈవోగా నికేశ్వర్, ఎంఈవోగా వినోద్, హెచ్ఎంగా హేమంత్ బాధ్యతలు నిర్వర్తించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై..

మూసా పేట, ఫిబ్రవరి 19 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జానం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.

డోకూర్‌లో..

దేవరకద్ర, ఫిబ్రవరి 19 : మండలంలోని డోకూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపా ధ్యా యులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. కలెక్టర్‌గా వేణుకుమార్, డీఈవోగా మహేశ్, ఎంఈవోగా పవన్‌కుమార్, హెచ్ఎంగా సింధూజ తోపాటు 30మంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాల్‌రాం, ఉపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మూసాపేటలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

దేవరకద్ర : డోకూర్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ విజ యేందిర బోయి
- హన్వాడ గురుకులంలో రాత్రి బస

విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

హన్వాడ, ఫిబ్రవరి 19 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించి, ప్రతి రోజూ పర్య వేక్షణ చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో రాత్రి బస చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కిచెన్, స్టోర్ రూం, కూరగాయలు, గదులను పరిశీలించారు. ప్రతి రోజూ నాణ్య మైన భోజనం అందించాలని నిర్వా హకులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింహులు, శిశు సంక్షేమశాఖ అధికారి జరీనా బేగం, భూగర్భజాల శాఖ డీడీ రమాదేవి, బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిర, మార్కెటింగ్ అధికారి బాలామణి, తాసీల్దార్ కిష్టానాయక్, డీటీ వెంక టేశ్వర్లు, గ్రామ కార్యదర్శి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో సాధిస్తే విజయం సాధ్యం..

మహబూ బ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 19 : పట్టుదలతో సాధిస్తే విజయం సాధ్యమని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్‌లో మహబూ బ్‌నగర్ ఫస్ట్ నవరత్నాలులో భాగంగా ఎమ్మెల్యే తన సొంత నిధులతో అందించిన వృత్తి నైపుణ్య శిక్షణలో మొదటి బ్యాచ్ పూర్తి చేసుకున్న 224మంది విద్యార్థులకు బుధవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మె ల్యేతోపాటు ఎస్పీ జానకి ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొంది మహి ళలు ఆర్థికంగా నిలబ డేలా శిక్షణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి కృషి అభినంద నీయమన్నారు. పాఠశాల మౌలిక వస తుల్లో భాగంగా విద్యానిధి ఏర్పా టుకు మంచి స్పందన వస్తుందన్నారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ మహి ళలకు ఎలాంటి ఆటంకాలు ఎదురైనా అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి మాట్లాడుతూ సమాజం బాగుపడుతుందని సొంత నిధులతో ఫస్ట్ నవర త్నాలులో భాగంగా వృత్తి నైపుణ్య శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. మార్చి 8వ తేదీ నుంచి మహబూ బ్‌నగర్ మయూరి బ్రాండ్ పేరుతో వివిధ రకాల ఉత్ప త్తులను ప్రచారంలోకి తీసు కొస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి లక్ష్మీప్రసన్న కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జాన కిని సన్మానించారు. గ్రంథాల యాల సంస్థ చైర్మన్ నర్సిం హారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, సిరాజ్‌ఖాద్రీ, పరిశ్రమలశాఖ జీఎం ప్రతాప్‌రెడ్డి, డీపీవో శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్, డీవైఎస్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

భూత్పూర్, ఫిబ్రవరి 19 : రేవం త్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం పారి శుధ్య కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కురు మూర్తి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం రేవం త్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, కనీస వేతనం రూ.26వేలు, ఉపాధి హామీ పని రోజులను 100 నుంచి 150రో జులకు పెంచాలని కోరారు. గ్రీన్ ఫండ్ నుంచి వేతనాలను నెల నెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉరేసుకొని కార్మికుడు మృతి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 19 : అడ్డాకుల మండలంలోని ఎస్ఎస్‌వీ స్పిన్నింగ్ మిల్లులో కార్మికుడు ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఖాన్ పూర్‌కు చెందిన లకాన్(51) కొన్ని నెలలుగా స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్నాడు. బుధవారం అందరూ పనికి వెళ్లిన తర్వాత నివాసం ఉంటున్న గదిలోనే ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి అల్లుడు వినిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని పీహె చ్‌ఎం ఓ స్కూ బుధవారం పీడీఎస్‌యూ నాయకులు తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతగా లేదని, మెనూ పాటించడం లేదన్నారు. కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్, మహిపాల్, సురేశ్, సాగర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు అనూహ్య స్పందన

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాలో ఎంఎస్ఎన్ ల్యాబ్స్, గ్రావిటీ ఫార్మా, ఎమ్ఆర్ఎఫ్ టైర్స్, అపోలో ఫార్మా, హానర్ ల్యాబ్స్, ఆప్‌టెక్, సన్ నెట్‌వర్క్ తదితర 10 బహుళ జాతి కంపెనీలు పాల్గొన్నాయి. మొత్తం 1,099 మంది నిరు ద్యోగ యువతీ, యువకులు పాల్గొనగా, 200 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులను కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీవసంత అభినందించి నియామక పత్రాలు అంద జేశారు.

వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా

మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

మహబూ బ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 19 : కేంద్ర బడ్జెట్‌ను సవరించి న్యాయం చేయాలని బుధవారం జిల్లా కేంద్రంలోని వామప క్షాల ఆధ్వర్యంలో సీపీఐ, సీపీఎం కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపించారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించలేదని, రైల్వే లైన్ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించి కార్పొ రేట్లకు, ఆదానీ, అంబానీలకు లాభం చేకూ రేలా ఉందన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

నారాయణ పేట, ఫిబ్రవరి 19 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల అమలులో విఫలమయ్యాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు విమర్శించారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏఐఏడ బ్ల్యూయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల సంక్షేమ కోసం పాటుపడతామని చెప్పి బడ్జెట్లో సంక్షేమ రంగంతోపాటు ఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించారన్నారు. ఉపాధిహా మీలో ఏడాదికి 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు వారి కూలీ రూ.800 చెల్లించాలన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని, పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ అమలు చేస్తామని, పెన్షన్లను పెంచి ఇస్తామని చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్షుడు బాలప్ప, శివకుమార్, శ్రీనివాస్, ఆనంద్, శరణబసప్ప పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను రద్దు చేయాలి

బాలానగర్, ఫిబ్రవరి 19 : కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులకు తప్పా పేదలకు ప్రయోజనం లేదని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం బాలానగర్‌లో నిరసన చేపట్టారు. సీపీఎం జిల్లా నాయకుడు దీప్లానాయక్ తదితరులు బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు మేలు కలి గించేలా ఉందని, కార్మికులు, కర్షకులు, కూలీలకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. ఈ బడ్జెట్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బీమ్లానాయక్, శ్యాంసుందర్, వీరేశం, బుచ్చయ్య, జంగయ్య పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

హన్వాడ, ఫిబ్రవరి 19 : కార్పొరేట్ విధానాలను అనుసరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, వెంకటయ్య, చెన్నయ్య, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి జయంతి

నవాబ్‌పేటలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్ : రక్తదానం చేస్తున్న యువకులు

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వ హించారు.

జాజాపూర్‌లో..

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 19 : మండలంలోని జాజా పూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతిని నిర్వహించారు. విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులను అంద జేశారు.

చిన్నచింతకుంటలో..

చిన్నచింతకుంట(కౌకుంట్ల): ఫిబ్రవరి 19 : చిన్నచింతకుంట, కౌకుంట్ల మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వ హించారు.

మక్తల్‌లో..

మక్తల్, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని మక్తల్ మండలంలో ర్యాలీలు, విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, ఫిబ్రవరి 19 : మండలంలోని గుడెబ ల్లూర్‌లో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హన్వాడలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదా బాద్, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

నవాబ్‌పేటలో..

నవా బ్‌పేట, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వ హించారు. లోకిరేవులో ఛత్రపతి శివాజీ విగ్ర హానికి గ్రామస్తులు నివా ళులర్పించారు. రక్తదాన శిబిరంలో మార్కెట్ డైరెక్టర్ నరేశ్, నర్సిం హులు రక్తదానం చేశారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, ఫిబ్రవరి 19 : శివాజీ జయంతిని మండల కేంద్రం తోపాటు గ్రామాల్లో నిర్వ హించారు.

అడ్డాకులలో..

మూసా పేట(అ డ్డాకుల), ఫిబ్రవరి 19 : అడ్డాకుల మండలంలోని రాచాలలో ఛత్రపతి శివాజీ చిత్రప టానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.

విగ్రహావిష్కరణ..

దేవరకద్ర, ఫిబ్రవరి 19 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గోపన్‌పల్లి, చిన్నరాజమూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.



అడ్డాకుల మండలం రాచాలలో..



మక్తల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



ఇబ్రహీంబాద్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

మెరుగైన వైద్య సేవలు అందించాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 19 : మండలంలోని ఎన్మన్‌గండ్ల ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలు, కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవలను గురించి మండల వైద్యాధికారి శ్రావ్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు పట్టికలను, ఇతర రిజిస్టర్లను పరి శీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని ఏఎన్ఎం కేజియాకు సూచించారు. ఎంపీహె చ్‌ఈవో సుభా ష్‌చంద్రబోస్ ఆయన వెంట ఉన్నారు.

ఏకాగ్రతతో ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- మహబూ బ్‌నగర్ డీఐఈవో కౌసర్ జాహన్

జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అక్షర కళాశాల విద్యార్థిని సన్మానిస్తున్న డీఐఈవో కౌసర్ జాహన్

మహబూ బ్‌నగర్, ఫిబ్రవరి 19 : విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా ఇంట ర్మీడియట్ విద్యాధికారి కౌసర్ జాహన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అక్షర జూనియర్ కళాశాల ఆడి టోరియంలో ఫిస్టా-2025 వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవం తాచారి మాట్లాడుతూ విద్య అజ్ఞానాన్ని తొల గించి విజ్ఞానం వైపు నడి పించేందుకు సహాయప డుతుందని, నేటితరం విద్యార్థులు ఫోన్లకు బానిస కాకుండా పుస్తక పఠనంపై అభిరుచిని పెంచుకోవాలని సూచించారు. అక్షర కళాశాల ప్రిన్సిపాల్ విజ య్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బట్టి విధానానికి స్వస్తి చెప్పి స్మార్ట్‌వర్క్ చేయాలని, నీట్,జేఈఈ ప్రవేశ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సంధించడానికి ప్రణా ళికతో ముందుకు కొనసాగాలని సూచించారు. స్వామి వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల డీన్ డా.హిరోజీరావు బోన్సల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశి క్షణతో చదివి మెరు గైన ఫలితాలు సాధించాలని తెలిపారు. అంతకుముందు గతేడాది నీట్, జేఈఈ టాప్ ర్యాంకర్లను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విజ య్‌కుమార్, విష్ణు, హరికృష్ణ, యాకుబ్, జియాద్దీన్, లక్ష్మీనారాయణ, జైపాల్, సునీత, శిరీష, స్వరూప, నందిని తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

దేవరకద్ర, ఫిబ్రవరి 19 : మండంలోని డోకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల విద్యాశాఖ అధికారులు పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పరి శీలించారు. కార్యక్రమంలో కోయిల్‌సాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమేశ్‌బాబు తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన క్రీడాకారులతో రమణ తదితరులు

నారాయణపేట, ఫిబ్రవరి 19 : హైదరా బాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో అథ్లెటిక్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వ హించారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు 3 గోల్డ్, 1 సిల్వర్, 2 బ్రౌంజ్ మెడల్స్‌ను సాధించారు. మెన్ విభాగంలో హైజం ప్‌లో జనార్ధన్ గోల్డ్ మెడల్, ఉమెన్ విభాగంలో 400 మీటర్ల పరుగుపందెంలో శ్రీలత సిల్వర్ మెడల్, లాంగ్ జంప్‌లో బ్రౌంజ్ మెడల్ సాధించారు. అండర్-16 జావెలిన్ త్రో విభాగంలో సందీప్ గోల్డ్‌మెడల్, అండర్-16 హైజంప్‌లో కవిత గోల్డ్ మెడల్, అండర్-16 హైజంప్‌లో ప్రవీణ్ బ్రౌంజ్ మెడల్ సాధించారు. పతకాలు సాధించడంపై అథ్లెటిక్స్ అసో సియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, కోచ్‌లు హరికాదేవి, జగదీశ్ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులను అభినందించారు.

పెద్దలంటే బాధ్యతగా భావించాలి



మాట్లాడుతున్న వన్‌టౌన్ సీఐ అప్పయ్య

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 19 : పెద్దలంటే భారం కాదని, బాధ్యతగా భావించాలని, సీనియర్ సిటిజన్లకు చట్టపరంగా తాము ఎప్పుడూ అండగా ఉంటామని వన్‌టౌన్ సీఐ అప్పయ్య అన్నారు. బుధవారం మహబూ బ్‌నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరై మాట్లా డారు. సీనియర్ సిటిజన్ల జీవితంలో వచ్చే మార్పులను ఎదుర్కొనేం దుకు, వారి భావో ద్వేగాల నియంత్రణ, వ్యసనాలు, ప్రతికూల భావో ద్వేగాల నియంత్రణకు అవసరమైన కౌన్సిలింగ్ కమిటీ అందిస్తుందన్నారు. పిల్లలు తమ వృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తే కఠిన చట్టాల ద్వారా శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్లు రాధిక, నాగభూ షణం, ఎదిర పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మహ్మద్ అస్గర్ అలీ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

బైక్, తుఫాన్ ఢీకొని ఇద్దరికి గాయాలు

మహ్మదా బాద్, ఫిబ్రవరి 19 : ఎదురెదురుగా వస్తున్న బైక్, తుఫాన్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయా లైన ఘటన మండలంలోని మొకర్లాబాద్ వద్ద చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు కథనం ప్రకారం.. మండలంలోని ముందలితండాలో బుధవారం తుల్జాభవానీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ముందలి తండాకు చెందిన సాగర్, సిద్ధు బైక్‌పై పండుగకు వెళ్లి కావాల్సిన సరుకులు తీసు కొస్తుండగా మొకర్లా బాద్ వద్ద కర్నాటక నుంచి శివస్వాములతో వస్తున్న తుఫాన్ బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకుల కాళ్లు విరిగి తీవ్ర గాయాల య్యాయి. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరు కొని గాయా లైన వారిని మహబుబ్‌నగర్ దవాఖానకు తరలించారు. గాయలైన యువకుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.